# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 04, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 23 - మార్చి - 2025




## ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేశాం

మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం 2019లో అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ బకాయిలను చెల్లించలేదు



## తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు

- తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యం
- బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు
- పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది

### పునర్విభజన ప్రక్రియపై రాష్ట్ర శాసనసభలో

# త్వరలోనే తీర్మానం ఆమోదిస్తాం

## ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది

- ఐక్య కార్యాచరణ కోసం త్వరలో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం ఏర్పాటు చేస్తాం
- పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం
- దక్షిణ భారతదేశ పౌరుల గళాన్ని బలంగా, ఐక్యంగా మొత్తం భారత దేశానికి వినిపిద్దా మని పిలుపు






హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు విభేదాలను పక్కనపెట్టి తమ వాటా దక్కించుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రక్రియపై రాష్ట్ర శాసనసభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తామని, అదే తరహాలో మిగతా రాష్ట్రాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన న్యాయమైన పునర్విభజన జాయింట్ యాక్షన్ కమిటీ తొలి సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించే పునర్విభజనపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పునర్విభజన అంశంలో సమావేశంలో అనేక కీలక అంశాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి, దీనిపై ఐక్య కార్యాచరణ కోసం త్వరలో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిగతా 2లో

### తెలంగాణకు అర్థ రూపాయి..

## బీహార్ కేమో ఆరు రూపాయలా?

- కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి
- ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా నిధులు తిరిగిస్తోందని ఆరోపణ
- దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని ఫైర్



### డీలిమిటేషన్‌పై ప్రధానికి

# వైఎస్ జగన్ లేఖ

- జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలన్న జగన్
- దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని విన్నపం
- పార్లమెంటులో తీసుకునే విధాన నిర్ణయాలలో రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి




అమరావతి: నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న వేళ.. ?ప్రధాని నరేంద్ర మోదీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఓ లేఖ రాశారు. వచ్చే ఏడాది(2026) జరగబోయే మిగతా 2లో

### సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన

## పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది



- జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదన్న స్టాలిన్
- మన సమ్మతి లేకుండానే పార్లమెంట్ లో చట్టాల రూపకల్పన జరుగుతుందని వ్యాఖ్య
- కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందన్న స్టాలిన్

తమిళనాడు : జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ లో చేసే చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మిగతా 2లో



### ఇజ్రాయిల్ అంతర్గత నిఘా విభాగం

## అధిపతి రొనెన్బార్ పై వేటు

షిన్బెట్ అధిపతిపై నమ్మకం లేదు : నెతన్యాహు

ప్రతిపక్షాల ఆందోళనలు..

వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఈ చర్యలు : బార్

### అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు

## విదేశాంగ శాఖ హెచ్చరిక!



అమెరికాలోని భారతీయ విద్యార్థులు అమెరికన్ చట్టాలను పాటించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం

అమెరికా చర్యలకు గురైన ఇద్దరు భారతీయ విద్యార్థులు సాయం కోసం అమెరికాలోని భారత మిషన్లను సంప్రదించలేదు

### కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేననే విషయం

## తెలంగాణ ప్రజలు గుర్తించాలి

### రేవంత్ రెడ్డి, కేటీఆర్ అనుకొనే హాజరయ్యారు

- ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి, స్టాలిన్ పునర్విభజన అంశాన్ని లేవనెత్తారని విమర్శ
- కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ చెప్పినట్లుగా బీఆర్ఎస్ చేస్తోందన్న బండి సంజయ్

చెన్నైలో మాఫియా ముఠా సమావేశం జరుగుతోంది..




హైదరాబాద్: చెన్నైలో జరిగిన మాఫియా ముఠా సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారని కేంద్ర సహాయ మంత్రి



### ప్రశ్నించకుంటే

## చరిత్ర క్షమించదు

- చెన్నైలో డీఎంకే సమావేశానికి హాజరైన అనంతరం కేటీఆర్
- పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపు
- దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్షను చూపిస్తోందన్న కేటీఆర్
- జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

# చంద్రబాబే నాకు స్ఫూర్తి

## 15 ఏళ్లు సీఎంగా ఉండాలి

## రాయలసీమ రతనాలసీమ కావాలి

- చంద్రబాబు అనుభవం రాష్టానికి అవసరం
- ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారు
- మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారు



అమరరావతి: ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ విజయవంతం కావడానికి చంద్రబాబే కారణమని పవన్ కితాబునిచ్చారు. రాయలసీమలో నీటి కష్టాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదని అన్నారు. మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి మిగతా 2లో



### ఆ వార్తలు కేవలం ఊహాగానాలు..

## లేఖ విడుదల చేసిన జనసేన

- డీలిమిటేషన్ మీటింగ్‌కు జనసేన తరఫున ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం
- ఈ సమావేశంలో జనసేన నుంచి ఎవరు హాజరుకాలేదని పార్టీ స్పష్టీకరణ
- ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల



అమరావతి: చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్‌కు ఏపీ నుంచి జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ఈ సమావేశంలో జనసేన తరఫున ఎవరు హాజరుకాలేదు. ఇదే విషయమై జనసేన పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఒక లేఖను విడుదల చేసింది. తాము సీఎం స్టాలిన్ మిగతా 2లో



### ట్రంప్ మరో సంచలన నిర్ణయం..

### 5.30 లక్షల మంది

## లీగల్ స్టేటస్ క్యాన్సిల్!

- ఇప్పటికే అక్రమవలసదారులపై ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం
- ఇప్పుడు తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కన్నెర్ర
- దేశంలో తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- ఈ నిర్ణయంతో అమెరికాను వీడనున్న దాదాపు 5.30 లక్షల మంది

# జల భద్రతతో భవిత సురక్షితం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం కావున జల భద్రతతోనే భవిత సురక్షితమని రెంటచింతల టౌన్ టీడీపీ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రైతుల పొలాల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణాల కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఉపాధి కూలీలతో కలిసి గడ్డపార పట్టి గుంత తవ్వి సేద్యపు గుంత పనులు ప్రారంభించి ఆయన మాట్లాడారు. నీటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నీటి నిల్వ కోసం వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందన్నారు. ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కుంటల చుట్టూ అరటి, నిమ్మ, దానిమ్మ వంటి మొక్కలు పెంచితే రైతులకు దీర్ఘకాలిక ఆదాయం ఉంటుందన్నారు. నీటి ప్రాముఖ్యత, సరఫరా, పరిరక్షణ అవసరాన్ని గుర్తించి జలభద్రతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో అజయ్ చంద్రకుమార్, మారాసు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పూడిచర్లలో పంట నీటి కుంటల పథకం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): శనివారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం పూడిచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు పంట నీటి కుంటల కార్యక్రమంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రైతులు నిరంతరం చాలా కష్టపడి ముందుకు సాగుతున్నారని, వ్యవసాయంలో లాభం రాలేదని వాటిని వదిలిపోయే మనస్తత్వం రైతులది కాదని, వ్యాపారస్థులు ఇక్కడ లాభం రాలేదని ఇతర వ్యాపారం వైపు వెళతారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు రైతు పక్షపాతిగా పాలన చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి, మీ దృష్టికి తెస్తున్నానని గ్రామాల్లోని రైతులకు వ్యసాయ పనుల్లో కూలీల సమస్య అధికంగా ఉందని, ఉపాధి హామీ పథకం వల్లే ఈ సమస్య ఏర్పడిందని, ఉపాధి హామీ పథకం రైతులకు అనుసంధానం చేసి 50% రైతు భరించేలా, 50% ఉపాధి నిధుల భరోసా కల్పిస్తే వ్యవసాయ కూలీల సమస్య రైతులకు తగ్గుతుందన్నారు. గత వైసీపీ పాలనలో వేధింపులు, దాడులు, అక్రమ కేసులతో అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు మన టైమ్ వచ్చిందని, గత వైసీపీ లో లాగా కక్షలకు కాకుండా గ్రామాల సమగ్రాభివృద్ధికి ఉమ్మడి ప్రభుత్వం కృషి చేద్దాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న బహిరంగ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సార్ మిమ్మల్ని చూసిన ఆనందంలో మీ అభిమానులు మా ఉపన్యాసం వినరని బైరెడ్డి శబరి అనగానే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి మేడం వాళ్ళు అభిమానులు కాదు దేశ భక్తులు అని మీరు మాట్లాడండి వారు వింటారు అనగానే సార్ నేనూ మీ ఫ్యాన్స్ నే నేను ఎం బి బి ఎస్ మొదటి ఏడాది చదువుతున్న కాలేజీలో కొందరు వచ్చి మీ అభిమాన హీరో ఎవరు అని అడుగగా నా అభిమాన సినీ హీరో పవన్ కళ్యాణ్ అనగానే 100 మందికి పైగా విద్యార్థులు చుట్టూ ముట్టి ఆనందం వ్యక్తం చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేసుకున్నారు.

## రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్ వద్ద ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా.ఈ క్రింది సూచనలను పాటించాలని వారికి సూచించారు. 1. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఇన్సూరెన్స్ మొదలగునవి తప్పనిసరిగా ఉంచుకోవాలి. 2. ఆటోలో వాహన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని రవాణా చేయరాదు. 3.ప్రయాణీకులతో మర్యాదగా ప్రవర్తించండి. 4. రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ నియమాలను పాటించండి. 5. అంబులెన్స్ మరియు పోలీసు కాన్వాయ్‌కు దారి ఇవ్వండి. 6. ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించండి. 7. ఆటోలో ట్రైనింగ్ చేయనప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించండి. 8. ప్రయాణికులు వెళ్ళుటకు మరియు వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా మీ ఆటోలను పార్క్ చేసుకోవాలి. 9. ట్రాఫిక్ నంబర్‌ను తప్పనిసరిగా నిర్వహించండి.

## ఫోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి




రెంటచింతల, మండల రిపోర్టర్-శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని గురజాల కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి పి అలేఖ్య విద్యార్థినులకు సూచించారు. మండల న్యాయాధికార సంస్థ (గురజాల) ఆధ్వర్యంలో శనివారం మిట్టగుడిపాడు కస్తూర్బా బాలికల విద్యాలయంలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పోక్సో చట్ట ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలుంటాయని, 18 ఏళ్ల లోపు వయసుగల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశారని,బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కావున బాధితులు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిందితులకు కఠిన శిక్షలు వేయించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్ కె జానీ బాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి సమస్యకు రైతు వారి కుంటలే పరిష్కారం : మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): నీటి వనరుల పరిరక్షణకు రైతు వారి కుంటలు (ఫారం పాండ్లు) అత్యంత అవసరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం కనుమళ్ల గ్రామంలో నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫారం పాండ్ కు ఆయన జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా తో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు నీటి సంరక్షణపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. రైతుల భవిష్యత్తు భద్రతకు, సాగు నీటి అవసరాలకు ఈ కుంటలు ఎంతో దోహదపడతాయని వివరించారు. అనంతరం రూ. 2.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఫారం పాండ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసఫ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తదితర అధికారులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి వీడియో మేకింగ్ పోటీలో గీతం విద్యార్థుల విజయం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన గీతం స్కూల్ విద్యార్థులు మరోసారి ప్రతిభను చాటారు. ఈ రోజు బి ఐ టి ఎస్ ప్రిన్సిపల్ , హైదరాబాద్ క్యాంపస్ లో నిర్వహించిన "నేషనవైడ్ స్కూల్స్ వీడియో మేకింగ్ " పోటీలో గీతం స్కూల్ విద్యార్థులు 1వ, 2వ, 3వ స్థానాలను కైవసం చేసుకున్నారు.- 1వ బహుమతి: జీవని (7వ తరగతి)- 2వ బహుమతి: చంద్రమౌళి (7వ తరగతి)- 3వ బహుమతి: రిషిత (8వ తరగతి)విజేతలకు ఐఐటీ ప్రొఫెసర్ చేతుల మీదుగా అవార్డులు అందజేయడం జరిగింది. ఈ ఘనతను సాధించిన విద్యార్థులకు గీతం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ ఎస్ ఆర్ లో ఘనంగా టెక్నోపల్స్ 2కె25




(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం "టెక్నోపల్స్ 2కె25" పేరుతో జాతీయస్థాయిలో సాంకేతికవిద్యపై ఒకరోజు సింపోసియంనిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్







రెడ్డితెలిపారు. ఈసింపోసిమ్ కి జాతీయస్థాయిలోదాదాపు1000 పేపర్లవరకురాగావాటిలోమెరిట్ పేపర్లను200వరకుబ్రాంచ్ వైస్%శ్రీ% సెలెక్ట్ చేసివారినిఆహ్వానించినట్లు తెలిపారు. అలాగే బ్రాంచ్ వైస్ అత్యంతప్రతిభకనపర్చినవారిని న్యాయనిర్ణీతలుసెలెక్ట్ చేసిన వాళ్లకునగదుబహుమతితోపాటు ప్రశంసపత్రాలనుఅందజేసినట్లు వారుతెలియజేశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ఈకార్యక్రమంనిర్వహనవలన సాంకేతికవిద్యలోవిద్యార్థిని విద్యార్థులలోదాగివున్న సృజనాత్మకత,చురుకుదనంవంటి ప్రతిభవెలికితీయుటకు తోడ్పడుతుందనితెలిపారు. పై కార్యక్రమంలో ఏఓఆర్వి రమణారెడ్డి, టెక్నోపల్స్ కన్వీనర్ డాక్టర్ దిలీప్ కుమార్ అన్ని విభాగాలఅధిపతులు, అధ్యాపకులువిద్యార్థులుపాల్గొని విజయవంతంచేశారు.

## కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే నా లక్ష్యం : ఎరిక్షన్ బాబు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ శ్రేణుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా (కే ఎస్ ఎస్) కుటుంబ సాధికార సారధులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారధి కృషి చేస్తారని ఎరిక్షన్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని ఎరిక్షన్ బాబు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు పయ్యావుల ప్రసాద్ రావు గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామలింగయ్య పల్లెలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా క్రికెట్ పోటీలు ప్రారంభం...

### ప్రారంభించిన పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని రామలింగయ్య పల్లెలో శనివారం సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఏఐ వైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఐ పులి శేఖర్ మాట్లాడుతూ క్రీడలు శరీర ఉల్లాసానికి ఎంతో గాను పనిచేస్తాయన్నారు. ప్రభుత్వం కూడా క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలను ప్రత్యేక రిజర్వేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతము యువత చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల యువతి, యువకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తొందరగా డబ్బులు సంపాదించాలని చూస్తే కటకటాల వెనక పడాల్సి వస్తుందన్నారు. కష్టపడి పైకి రావాలి కానీ అడ్డదారుల్లో వస్తే, జైల్లో నరకం చూడాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ ఎఫ్ నాయకులు,





సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారు నుంచి, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమేష్, పత్తికొండ మండల అధ్యక్ష, కార్యదర్శి ఉపేంద్ర చారి, అల్తాఫ్, మండల కార్యదర్శి వినోద్, శాఖ కార్యదర్శి నబి సాహెబ్,ఆర్గనైజర్ షేక్షావల్లి తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొన్నాయి.

## మూల్యాంకన విధుల నుంచి మినహాయింపు నివాలి



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్) : దీర్ఘకాలిక జబ్బులు(హార్ట్ , క్యాన్సర్, కిడ్నీ, నరాలు,వెన్నె ముక సమస్యలు)ఉన్న వారికి,ఫీడింగ్ మదర్స్ కు,గర్భవతులు అయిన మహిళలకు, స్పాట్ కేంద్రము నుంచి సుదూర ప్రాంతాలలో పనిచేసే వారికి,58 సంవత్సరాలు పైబడిన వారికి పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ విధుల నుంచి మినహాయింపు నివ్వాలి అని డీఈవోకి వినతిపత్రం అందజేసిన యూటీఎఫ్ నాయకులు.అలాగే స్పాట్ విధులు నిర్వ హించే ఉపాధ్యాయులకు టి.ఏ., డి.ఏ.లు చెల్లించాలని, స్పాట్ కేంద్రంలో తగినంత మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించాలని 10 వతరగతి 100 రోజుల ప్రణాళిక లో భాగంగా సెలవు రోజుల్లో పనిచేసిన వారికి ఇవ్వాలని, జిల్లా అధ్యక్షుడు పి.వి.ప్రసాద్ జిల్లా కార్యదర్శి అరవింద్ %ఐజూ% ని కలిసి కోరారు..

## సబ్సిడీ లోన్లు లబ్ధిదారుడికి అందే విధంగా చూడాలి బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్సిడీ లోన్లు చేతి పరికరాలు ప్రభుత్వం అందజేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయం అయితే మధ్యలో దళారులకు సంబంధం లేకుండా డైరెక్ట్ గా లబ్ధిదారులకి సబ్సిడీ లోన్లు చేతి వృత్తి పరికరాలు అందే విధంగా చూడాలని, మధ్యలో ఏ ఒక్కరికి కూడా రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని ఈ ప్రభుత్వం నిరుపేదలైన చేతి వృత్తిదారులకు లోన్లు ఇవ్వాలని, గతంలో ఆ పార్టీలో ఉన్న నాయకులు నలుగురికి తప్పితే బయట వారికి కార్పొరేషన్ లోన్లు అందలేదని, కాళ్లు అరిగిపోయేటట్టు తిరిగి తిరిగి లోన్లు రాక ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఉన్నాయని, దయచేసి స్థానిక నాయకులు నిరుపేదలని కనిపెట్టి వారికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు,

## కలెక్టరేట్కు భారీగా బిసి చేతివృత్తుదారులు సమావేశానికి తరలివచ్చారు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల టౌన్ కలెక్టరెట్ లో బీసీ కార్పొరేషన్ బీసీ కుల వృత్తిదారుల అభ్యున్నతి తోడ్పడే విధంగా ఫేస్-3 రాయితీ రుణాలు బీసీ నాయకులతో చర్చలు చేసినటువంటి బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు దాకా బీసీ కార్పొరేషన్ రుణాల గడువు పొడిగించినట్లుగా తెలియజేశారు కార్యక్రమంలో: బాపట్ల జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు అగ్నికుల క్షత్రియ డైరెక్టర్, విశ్వనాధపల్లి వెంకటేశ్వరరావుబాపట్ల జిల్లా బిజెపి లీగల్ సెల్ అంగలకుదురు నటరాజుబాపట్ల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాపట్ల రవికుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## కలెక్టరేట్లో మాట్లాడుతున్న బీసీ నేత చల్లా రామయ్య బీసీలు వెనకబడ్డ కులాలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయండి



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: కలెక్టర్ ఆఫీస్ లో బీసీ సంఘ నేతల కార్పొరేషన్ లోన్ల సమావేశం అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీసీ చేతివృత్తుల కులాల సమావేశం జరిగింది ఈ సమావేశంలో వెనకబడ్డ కులాల సంచార జాతులు రాష్ట్ర నాయకులు చల్లా రామయ్య మాట్లాడుతూ అధికారులు నాయకులు వెనకబడ్డ కులాలని గుర్తుంచుకొని నిరుపేదలైన బీసీలకు సబ్సిడీ లోన్లు చేతి వృత్తి పరికరాలు పూర్తిస్థాయిలో అందే విధంగా చూస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు,

# కేజీబివిలో దరఖాస్తుల ఆహ్వానం



సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): కడప జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాల్లో అర్హులైన విద్యార్థుల ప్రవేశాలకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్షా అకాడమిక్ మానటరింగ్ అధికారి వీరేంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి నిత్యానందరాజు ఆదేశాల మేరకు కేజీబివి లలో ఆరు నుంచి ఇంటర్ వరకు చదివేందుకు అర్హులైన బాలికలు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 12 వ తేది లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూరు శాతం సీట్ల భర్తీ కోసం ఎంఈఓలు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు సమష్టి కృషి చేయాలని ఆయన సూచించారు.

# వాహనాలకు సరైన రికార్డు లేకుంటే చర్యలు తప్పవు కడప డీఎస్పీ ఏ వెంకటేశ్వర్లు



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం కడప డిఎస్పి, ఏ వెంకటేశ్వర్లు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని వాహనాలకు సరైన రికార్డులు లేకుంటే చర్యలు తప్పవని అతివేగం ప్రమాదకరమని ఆయన సూచించారు ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు వెళ్లాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన కల్పించామని అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్,టీ బాబు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం





దోర్నాల మండలా రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతల దోర్నాల సబ్ యూనిట్ పరిధి లోని కడప రాజు పల్లె గ్రామంలో ఈ రోజు కీటక జనిత వ్యాధుల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమంలో మండల ప్రాదమిక పాఠ శాల మరియు ఎస్సీ పాలెం అంగన్వాడీ కేంద్రము నందు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఇంట్లో మరియు పరిసరాల లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చు వ్యాధులూ మలేరియా,డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూ దరిచేరవు అని కూడా చెప్పారు. కూలర్లు, ఫ్రిజ్ లు, పూల కుండీ లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా, ప్లాస్టిక్ వ్యర్థాలు లో నీటిని ఎప్పటికప్పుడు పారపోసి ఆరబెట్టి వాడుకోవాలని కూడా చెప్పారు. లార్వా సర్వే నిర్వహించారు. దోమతెరలు ఉపయోగించాలని కూడా చెప్పారు. ఈ కార్ర్యమంలో దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త సుబ్బాయమ్మ, ఆశా కార్య కర్త ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, ఆయా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అయిన ముక్కల గ్రామంలో ఫారం పాండ్ ఏర్పాటు.




దోర్నాల మండలా రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఆయిన ముక్కుల గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్ ఏర్పాటు చేశారు. దీనిని దోర్నాల ఎంపీడీవో నాసర్ రెడ్డి ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాసర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి భూగర్భ జలాల నిల్వకు ఇలాంటి ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది దోర్నాల మండల టిడిపి అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున్ రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగు ఉపాధ్యక్షుడు షేక్ మాబు పొందుగల రామిరెడ్డి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని కాశయ్య వెంకటేశ్వర్లు( పండు) దొడ్డ శేషాద్రి తంగరాల చెన్నారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారనికే ప్రజా దర్బార్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు శుభోదయం : ప్రజా సమస్యలుపై వినతి పత్రాలు మరియు ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే %ణతీ% ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.కనిగిరి టౌన్ మరియు కనిగిరి మండలం నుంచి ప్రజలు వినతులు అందజేశారు.వినతులు ఇచ్చిన ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్కారం చూపాలి.ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ ను ఇతర ప్రాంతాలకు తరలించే ఆలోచనను విరమించుకోవాలి: సిపిఐ



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎస్సీ విద్యార్థులకు సంబంధించి ఎస్సీ హాస్టల్ ను వేరే ప్రాంతానికి తరలించే ఆలోచనను విరమించాలని సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. నియోజకవర్గంలోని ఎస్సీ విద్యార్థులు చదువుకోటానికి ఉన్న ఒకే ఒక్క ఎస్సీ హాస్టల్ ను వేరే ప్రాంతానికి తరలించాలని ప్రభుత్వం, అధికారులు ఆలోచిస్తున్నారని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కనిగిరిలో ఎస్సీ హాస్టల్ నిర్వహించబడుతుందని ఉన్నపలంగా హాస్టల్ వేరొక ప్రాంతానికి తరలిస్తే నియోజకవర్గం లోని ఎస్సీ విద్యార్థులు వారి ఉన్నత చదువులు చదువుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ హాస్టల్ ను కనిగిరిలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటియుసి నాయకులు ఖాసింపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పట్టణ కన్వీనర్ గూడూరు సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వెలిగండ్లలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసా దరావు, శుభోదయం న్యూస్: రెండు తెలుగు రాష్ట్రా ల అసెంబ్లీలోఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా వెలిగండ్ల మండలంలోని స్థానిక సెంటర్లో కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తాతపూడి నాని వారి ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు. అనంతరం వారు మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ గౌరవనీయులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారికి సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేశారు

# కుల వృత్తిదారులకు పనిముట్ల కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి




(శుభోదయం న్యూస్) మార్చి 22 బాపట్ల పట్టణం: బాపట్ల జిల్లా కుల వృత్తిదారులకు పనిముట్ల కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన హాలులో శనివారం ఆదరణ ఫేజ్ 3 కార్యక్రమాన్ని నిర్వహించారు



ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే 90% రాయితీ మొత్తాన్ని పొందటానికి పనిముట్ల ఖరీదులో 10% ముందుగా డీడీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. పనిముట్లు కావలసినవారు దరఖాస్తు చేసుకోగా మంజూరు చేసిన అనంతరము ఈ డీడీలను కార్పొరేషన్ కి అందించాల్సి ఉంటుందన్నారు కుల వృత్తుదారులు ఆర్థిక ఎదుగుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆయన వివరించారు. అగ్నికుల క్షేత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల వృత్తిదారులకు ప్రభుత్వ అందించడానికి నిర్ణయం తీసుకున్న పనిముట్లు కాకుండా మనకేం అవసరమో వాటిని అందించే దిశగా సలహాలు సూచనలు కూటమి ప్రభుత్వం సేకరిస్తుందన్నారు కార్యక్రమంలో స్వర్ణకార రజక మేదర నాయి బ్రాహ్మణ మొండిబండ అగ్నికుల క్షత్రియ బెస్త, వడ్డెర వంటి పలువురు నేతలు పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారు

## ఘనంగా యువ నాయకుడు రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు



(శుభోదయం న్యూస్) మార్చి 22 బాపట్ల పట్టణం : బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ ముద్దుల తనయుడు రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు శాసనసభ్యులు నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మందపాటి ఆంద్రయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసిశాలువా కప్పి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేజర్ల సతీష్ చాపల సోమయ్య, ఆదే వంశీ అయినంపూడి షాలెం రాజ్ సంగీతం ప్రసాదు సలగల రాజాశ్రీనుమురళీ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు : సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): జిల్లా ఎస్పీ దామోదర్ ఐపిఎస్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా ఉంటుందనినేటి నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్ లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం అని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాలు నియమించామున్నీ గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారు బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం ప్రత్యేక బృందం తో పాటు తము సైతం నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హోటల్స్ లలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలన చూస్తూ ఉంటాము తమ పిల్లల ప్రవర్తనపై ఆర్థిక లావాదేవీలపై తల్లిదండ్రులు గమనించాలి పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రపంచ జల దినోత్సవం 2025 సందర్భంగా హైదరాబాద్‌లోని సీబీఐటీలో అవగాహన ర్యాలీ




హైదరాబాద్, శుభోదయం న్యూస్: మార్చి 22, 2025న, ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని, చైతన్య పరివృత-ది ఎన్విరాన్‌మెంట్ క్లబ్ ఆఫ్ సి బి ఐ టి , నీటి సంరక్షణ మరియు స్థిరమైన వినియోగ పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయటకు అవగాహన ర్యాలీని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె. జగన్నాధరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జల దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు కూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరియు నీటి సంరక్షణ తక్షణ ఆవశ్యకతను చెప్పారు. విద్యార్థి సమన్వయకర్తలతో పాటు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ శ్రీ ఇ. మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించగా, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ యొక్క ప్రాథమిక లక్ష్యం కళాశాల కమ్యూనిటీకి వారి నీటి వినియోగ అలవాట్లపై మరింత అవగాహన కల్పించడం మరియు ఈ కీలక వనరును పరిరక్షించడంలో చురుకైన చర్యలు తీసుకోవడానికి వారిని ప్రోత్సహించడం. నీటి సంరక్షణ కోసం బ్యానర్లు మరియు సందేశాత్మక పోస్టర్లతో పాల్గొన్నారు.

## చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



టకడిదల రామారావు (శుభోదయం న్యూస్): ప్రతిపాదిత డీలిమిటేషన్ కారణంగా.దక్షిణాది రాష్ట్రాలు ఎదుర్కోబోతున్న పరిస్థితులపై చర్చించేందుకుతమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సారథ్యంలో చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్నాటక ఉపముఖ్యమంత్రిడీకే శివకుమార్, టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, యంపి మల్లు రవి ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## అంతిమయాత్రలో పాల్గొన్న మండల ఉద్యమకారులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం కమలాపురం గ్రామ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారు లు చీకుర్తి సుధాకర్ తండ్రి చీకుర్తి ఓదెలు స్వర్గీయులు అయినారు వారి అంతిమ యాత్రలో పాల్గొన్న మంగపేట మండలం తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసచారి మండల ఉపాధ్యక్షులు గుడిసేవ నాగేశ్వరరావు జిల్లా నాయకులు చిలకమర్రి రాజేందర్ మళ్లీ కంటి శంకర్ మండల నాయకులు కర్రి శ్రీనివాస్ సయ్యద్ హుస్సేన్ లొడంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ నాయకుడిని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ కారుడు, పార్టీ సీనియర్ నాయకులు, మంగపేట మండల సంయుక్త కార్యదర్శి చీకుర్తి సుధాకర్ తండ్రి చీకుర్తి ఓదెలు వృధాప్యంతో నిన్న శుక్రవారం మధ్యాహ్నం రవి నగర్ కాలనీ లోని వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు ఈ విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా మాజి గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,బి ఆర్ టి యూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎస్కె కుర్బాన్ ఆలీ,కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి,మండల షోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు పంపాన పార్వతి,పార్టీ సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్,గుడిసేవ నాగేశ్వరావు,నడిగొట్టు సాంబయ్య, గాదె శ్రీనివాసా చారి,పందుల రాంబాబు,ఎలవర్తి శ్రీనివాస్,మల్లికంటి శంకర్, కర్రిశ్రీను, హుస్సేన్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ప్రభాకర్,బీసీ సెల్ కమిటీ అధ్యక్షులు బత్తుల శోభన్, ప్రధాన కార్యదర్శి పంజాల సత్యం,పార్టీ నాయకులు గంగుల శ్రీను, దోమల నర్సయ్య,గ్రామ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య తదితరులు పాల్గొని చీకుర్తి ఓదెలు గారి పార్థివ దేహానికి పూలమాల వేసి పుష్పాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేసి ఓదెలు గారి పవిత్ర మైన ఆత్మకు ఆదేవుడు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు.

## ఏఐవైఎఫ్ మండల మహాసభలను జయప్రదం చేయండి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ వలిగొండ 4 వ మండల మహాసభల కరపత్రం ఆవిష్కరించిన,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని అనేకమైన గ్రామాలలో తాగునీటి సమస్యలతో ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనివెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత నైపుణ్యత లేని విధంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి, చాలా చోట్ల రోడ్డు బీటలు భారీ ఉన్నాయి, డ్రైనేజీ పూర్తిగా నీరు నిండి అనేక చోట్ల దుర్వాసన వస్తుంది. వర్షపు నీరు వెళ్లేచోట మోరీలు బ్రిడ్జిలు వెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫుట్ పాతులపై వేసిన పెంకులు ఊడిపోవడమే కాకుండ మనుషులు నడుచుకుంటూ వెళ్లినా కూడా అవి పగిలిపోతున్నాయి. ఇలా నాణ్యతలేని క్వాలిటీ లేని వస్తువులని నిర్మాణంలో వినియోగిస్తున్నారు. రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను పెట్టకుండా రోడ్డు పనులు చేస్తున్నారు. వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడవలసి వస్తున్నది. అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అయిన కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వెంటనే వి డి బి కన్స్ట్రక్షన్ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాలసాయికుమార్, సిపిఐ శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ నాయకులు మారోజు నరసిమాచారి, మెట్టు లక్ష్మీనారాయణ, మామిడికాయల నరేష్, రాపోలు పవన్, గుంటోజు నరసింహ చారి, మునుగోటి చంద్రం, నరేష్, రాము, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, హరీష్ రావుల అవినీతి, అక్రమాలపైనే నా పోరాటం

## గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మార్చి 22 : రాష్ట్రంలో ఇసుక, మట్టి, నీటి దోపిడీ చేసిన కేసీఆర్ కుటుంబం మరోసారి రాష్ట్రంలో అధికారం చేపడితే పంచభూతాలను కూడా దోచేసేవారని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పోరుబాట పాదయాత్రలో భాగంగా శనివారం గౌరారంలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన ప్రసంగించారు. కెసిఆర్ ను బర్తరఫ్ చేయాలని ఇప్పటికే కోర్టులో కొందరు ప్రజా ప్రయోజన వాజ్యం వేయగా, భయంతోనే ఆయన అసెంబ్లీకి వచ్చి వెళ్లినట్లు ఎద్దేవా చేశారు. గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేగా జీతభత్యాలు 59 లక్షలు పొందడం భావ్యం కాదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగి మూడు రోజులు ఆఫీసు రాకపోతేనే జీతాలు ఇవ్వరు. అలాంటిది కేసీఆర్ సంవత్సరముల నుండి అసెంబ్లీకి రాకపోయినా జీతభత్యాలు తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. కుటుంబ అవినీతి, అక్రమాలపైనే తన పోరాటం కాగా, నమ్మించి నట్టేట ముంచిన కెసిఆర్ ను నిర్వాసిత గ్రామాల ప్రజలు నిలదీయాలని కోరారు. అంతేకాకుండా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయి అనాథలుగా మారిన బాధితులను ఆదుకోవాల్సిన కేసీఆర్ ఫా%శీ%హౌజ్ కే పరిమితం కావడం దురదృష్టకరమని, సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖలు రాయకుండా దమ్ముంటే అసెంబ్లీలో కొండపోచమ్మ మల్లన్న సాగర్ భూ నిర్వాసిత గ్రామా ప్రజల ఇబ్బందులు, సమస్యలను లేవనెత్తాలని డిమాండ్ చేశారు. అయితే అవినీతి, అక్రమాలు బయటపడతాయనే భయంతో ఆ అంశాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. చైతన్యం కలిగిన గజ్వేల్ ప్రజలు ఇక్కడి దొరలను తరిమేయగా, మళ్లీ గడీల రాజ్యం తెచ్చేందుకు ఇక్కడి కొందరు నేతలు కెసిఆర్ కుటుంబానికి తాబేదార్లుగా మారినట్లు ఆరోపించారు. ముఖ్యంగా గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లక్షకు పైగా జీవోలు మాయం కాగా, వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేపట్టాలని సూచించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన కేసీఆర్ సర్కార్ అన్ని శాఖల్లోనూ అక్రమాలకు పాల్పడగా, ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా బయటపడుతున్నట్లు చెప్పారు. కెసిఆర్ లో మార్పు తేవాలని, గజ్వేల్ ప్రజల ఇబ్బందులు పరిష్కరించే క్రమంలో ప్రభుత్వం నుండి నిధులు సాధించాలని, గజ్వేల్ ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ను గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ తో పోరుబాట పాదయాత్ర చేపట్టి సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. పాదయాత్రలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, వర్గల్ మండలం మాజీ ఎంపీపీ మోహన్, వర్గల్ మాజీ సర్పంచ్, గోపాల్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నాల రాజశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చైతన్య

## యాత్రను విజయవంతం చేయండి : జోగు అంజయ్య



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : నేడు తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మౌలాలిలోని రాష్ట్ర కార్యాలయం నుండి నిర్వహించే ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ వేయాలని, ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి అనేక రూపాలలో ఉద్యమకారుల ఆకాంక్షలైన వివిధ అంశాలపై విన్నవించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాయడం జరిగిందని, అసెంబ్లీ సమావేశాలలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు కునంనేని సాంబశివరావు ఉద్యమకారుల ప్రస్తావన తీసుకరావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం శ్రమిస్తుందని, ఉద్యమకారుల హక్కులను సాధించే వరకు తన అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆయన అన్నారు.

## సన్ వే పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సంబరాలు.




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):సన్ వే పాఠశాలలో శనివారం రోజు వీడ్కోలు సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ప్రతి సంవత్సరం మా పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఏర్పాటు చేస్తారని తెలిపారు.పలు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ పరమేశ్వర్ ఉపాధ్యాయులు హనుమంతరావు, రాము, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడు

## పోచారంపై లేని పోనీ ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎక్బల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారని, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని బీర్కూరు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు. మల్లాపూర్ గ్రామవాసి ద్రోణవల్లి సతీష్ మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని, 40 సంవత్సరాలు పోచారం అనుచరుడుగా ఉండి ఆదుకుంటే వెన్నుపోటు పొడిచారని మండి పడ్డారు. సీనియర్ నాయకులు ఇక్బాల్ మరణిస్తే దాన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్ పూర్తయిన పనులను ఎమ్మెల్యే ఆపే అధికారం ఉంటుందా లేనిపోని ఆరోపణ చేస్తూ మా నాయకుని పై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సానెపు గంగారాం, విజయ్ ప్రకాష్, శశికాంత్, సందీప్ పటేల్, లాడేగాం గంగాధర్, ఆరిఫ్, కొరిమే రఘు, రాజు పటేల్,సత్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 3.95 లక్షలకు బీర్కూర్ తైబజార్ వేలం.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో శనివారం తై బజార్ వేలం పాటను నిర్వహించారు. పలువురు వ్యక్తులు ఈ వేలం పాటలో పోటాపోటీగా పాల్గొనడంతో రూ.3.95 లక్షల వరకు వేలంపాట కొనసాగింది. పోతంగల్ కు చెందిన గంగరాజులు రూ.3.95 లక్షలకు వేలాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి లత, ఎంపీడీవో భాను ప్రకాష్, ఎంపీఓ మహబూబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవారి గంగారం,కార్యదర్శి మోహన్, పాల్గొన్నారు.

## ప్రముఖ కంపెనీల పేర్లతో

## నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు



వరంగల్ జిల్లా,( శుభోదయం న్యూస్ ): మార్చ్ 22: అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు అరెస్టు చేయగా ఒక పరారీలో వుండగా, మరోకరు ప్రస్తుతం జైలులో వున్నారు.నిందితుల నుండి పోలీసులు వీరి నుండి సుమారు 78లక్షల 63వేల రూపాయల విలువ గల గడువు తీరున మరియు నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు,ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు: 1.ఇరుకుల్ల వేదప్రకాశ్‌లి (53),మట్టెవాడ,వరంగల్. 2. మహ్మద్ సిద్దిక్ అలీ (46),లక్ష్మీ పురం, వరంగల్. 3. నూక రాజేష్ అలియాస్ రాజు (40),సుల్తాన్‌బాద్,పెద్దపల్లి లిజిల్లా. 4. యల్లం సదాశివుడు(57), కరీంనగర్. 5.యం.డి రఫీక్(50), గొవిందరావుపేట, ములుగు జిల్లా. 6. ఆళ్లచేరువు శేఖర్ (37),మదుగు,ప్రకాశం జిల్లా.ఆ.ప్ర. 7.పొదిళ్ళ సాంబయ్య (55), దుగ్గొండి,వరంగల్ జిల్లా. 8. విష్ణు వర్ధన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు). 9.ముద్దగుల ఆదిత్య (32),హైదరాబాద్(ప్రస్తుతం జైలులో వున్నాడు). ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్,రాజేష్,సదాశివుడులను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ మరియు గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం పోలీసులు నిందితులను విచారించగా. ప్రధాన నిందితుడ్కెన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో నిందితుడు స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితుల్కెన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జైలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీల్కెన దనూక, టాటా,రైల్స్, బెయర్,అద్మాతో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విర్రయయించాడు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించేవారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్యలు గతంలోను పలు కేసుల్లో నిందితులుగా వున్నారు. ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్‌ల గౌడోల్లపై టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్ళు, కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ వ్యవహారాంలో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమర్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## డాక్టర్ పేసరు

## విజయచందర్ రెడ్డిని పరామర్శించిన బీజేపీ నాయకులు



వరంగల్ జిల్లా,( శుభోదయం న్యూస్): మార్చ్ 22:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు శనివారం రోజున విజయచందర్ రెడ్డి నివాసంలో కలిసి పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో బిజెపి మహిళా మోర్చ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ సంగీత,బిజెపి నాయకులు ముల్క ప్రసాద్,దయ్యాల దేవరాజు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదమన్నా పట్టించుకోరా?

**- మహా వృక్షాలుగా మారుతున్న కోనో కార్పస్ చెట్లు**

**- పర్యావరణానికి ముప్పు అని తెలిసినా స్పందించని అధికారులు**

**- మొక్కలు తొలగించాలని ఆదేశాలున్నా బేఖాతర్**



శుభోదయం న్యూస్ సంగెం: మండలంలోని అన్ని గ్రామాల్లో గత ప్రభుత్వంలో ఆర్భాటంగా నాటిన కోనో కార్పస్ మొక్కలు ఏపుగా పెరిగి మహావృక్షాలుగా మారనున్నాయి. అదే గత ప్రభుత్వం పర్యావరణ నిపుణుల సూచనల మేరకు కోనో కార్పస్ మొక్కలు ఇటు పర్యావరణానికి, అటు ప్రజలకు హాని చేస్తాయని వాటిని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టడమే కానీ పూర్తిగా తొలగించే ప్రయత్నం చేయకపోవడంతో ఇప్పుడు కోనో కార్పస్ మొక్కలు ఏపుగా పెరిగి వృక్షాలుగా మారనున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఉన్నతాధికారులు పలు సూచనలు చేసినప్పటికీ మొక్కలను నిర్లక్ష్యంగా వదిలేసి చోద్యం చూస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కోనో కార్పస్ మొక్కలు పెద్ద పెద్ద చెట్లుగా మారి తొలగించడానికి వీలుకాకుండా పెరిగాయి. ప్రజలకు పర్యావరణానికి హానికరమని తెలిసికూడా కొనోకార్పస్ మొక్కలు తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని పలు గ్రామాల ప్రజల విజ్ఞప్తి.

## ఎల్ఎండి వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్

## రామ్ విగ్రహాల ముసుగు తొలగించి ఆవిష్కరించాలి

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన

## సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్)ఎల్ఎండి వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగు తొలగించి ఆవిష్కరించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. విగ్రహాల ఆవిష్కరణ కోసం 13 రోజులుగా జెఏసి చేపడుతున్న దీక్షలను ఆయన సందర్శించి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను అంబేద్కర్, దళిత సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పారని, విగ్రహాలను ఆవిష్కరించకుండా ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆర్టీసీ స్థలంలో నెలకొల్పారంటూ అడ్డుపడటం సరైంది కాదని, ఆ విగ్రహాల ఆవిష్కరణ కోసం గతంలో అప్పటి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు వినతి పత్రాన్ని అందజేశామని, ప్రస్తుత ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి కూడా తీసుకు వచ్చామని, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లామని, విగ్రహాల ఆవిష్కరణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని, తిమ్మాపూర్ మండలంలోని విగ్రహాల ఆవిష్కరణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు దళిత నాయకులు జెఏసిగా ఏర్పడి విగ్రహాల ఆవిష్కరణ కోసం నిరసన దీక్షలు కూడా చేపట్టేంత వరకు తీసుకు వచ్చారని, ఇకనైనా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఉన్న ముసుగు తొలగించి, ఆవిష్కరించాలని, లేని పక్షంలో అన్ని రాజకీయ, కుల సంఘాల కలుపుకొని ప్రజల మద్దతుతో అమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రమంతా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను హెచ్చరించారు. మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ తను శాసన సభ్యునిగా ఎన్నికైన వెంటనే ఎంతో వివాదంతో కూడుకొని అల్గునూర్‌లో పక్కన పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని నడి సెంటర్ ఏర్పాటు చేయించిన ఘనత వారికి ఉందని, ఆర్టీసీ ఎండి సజ్జనార్ విషయంలో వారు కఠినంగా నిర్ణయం తీసుకొని, వారి నియోజక వర్గంలో వారు తలుచుకుంటూ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు వేసి ఉన్న ముసుగులను తొలగించి, ఆవిష్కరించగలుగుతారని వారు తెలిపారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ అగ్రవర్ణాల అహంకారంతో భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించి దశ, దిశ చూపిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ముగుసు వేయించడం బాధాకరమని, ఇకనైనా వారు మేల్కొనాలని, వారు మేల్కొనేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, నేషనల్ ఎస్సీ కమిషన్, స్టేట్ ఎస్సీ కమిషన్‌తోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల దృష్టికి తీసుకెళ్తామని, వారు తప్పకుండా విగ్రహాల ఆవిష్కరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని, వారు ఇచ్చిన హామీ ప్రకారం ఏప్రిల్ 14 వరకు ముసుగులు తొలగించి, విగ్రహాలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ జెఏసి నాయకులు వంతడపుల సంపత్, వడ్లూరి శంకర్, రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ రామడుగు సంపత్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం అంజి, మాజీ ఎంపిపి కనకం కొమురయ్య, అంబాల సతీష్, మల్లేశం, పొన్నం అనిల్, పాశం అశోక్ రెడ్డి, మురళీ, రాజయ్య, మాతంగి శంకర్, సముద్రాల మల్లేశం, మేకల సునీల్, కండె లక్ష్మయ్య తదితరులున్నారు.

## 3వ డివిజన్ (జంగాలపల్లి)లోని డబుల్ బెడ్ రూంల ముందు

## ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకున్న

## పేదలకు ఇంటి నెంబర్లు,ఇంటి పట్టాలు ఇవ్వాలి

## వేల్పుల కుమారస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) సిపిఎం ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఇన్చార్జి కమీషనర్ అరుణ శ్రీ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2023 వ సంవత్సరంలో భూ పోరాటం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 3వ డివిజన్ జంగాలపల్లి లోని డబుల్ బెడ్ రూం ల ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో 60 మంది పేదలు ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారు. వారికి ఇంటి నెంబర్లు లేకపోవడంతో కరెంట్, మంచినీరు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు కట్టుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోతున్నా ఆ హామీనీ అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నెంబర్లు ఇవ్వాలని, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేసవి కాలం ప్రారంభం అయిన సందర్భంగా నీటి సమస్యలు ఎదురైనాయని ఈ సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ ల ద్వారా మంచి నీరు తప్పించాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు మండల రాజయ్య, మేకల దీప, బి.మహేశ్వరి, టి.సుజాత, ఎన్.బాలకృష్ణ లతోపాటు కాలనీ వాసులు ఉషాశ్రీ, రాజ్యలక్ష్మి,మంజుల,రామ,రజియా సుల్తానా,వాసవి, భాగ్యలక్ష్మి,సుగుణ, శంకరమ్మ,ఇంద్ర, వాణి,లక్ష్మీ, రాము తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్ శివారులో పశువాద శాల భవన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన కమిషనర్

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్  నగర పాలక కమీషనర్ జె.అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక



సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. శనివారం పురోగతిలో ఉన్నవివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ శివారులో పశువధ శాల భవన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని  అన్నారు. అనంతరం 39 వ డివిజన్ ఖాజిపల్లి లో నిర్మాణం లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. తరువాత 29 వ డివిజన్ బాపూజీ నగర్ ప్రధాన రహదారి లో కొనసాగుతున్న నీటి



సరఫరా పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశి%శి%చారు. ఈ సంధర్భంగా  నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ ఇ షాభాజ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## రామగుండం నియోజకవర్గాన్ని టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలి

## అసెంబ్లీలో ప్రస్తావించిన శాసనసభ్యులు  రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం నియోజకవర్గం పరిశ్రమలకు, ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని రామగుండం శాసనసభ్యులు  రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును వద్ద నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని అన్నారు.ఇదే ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు అంతేకాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 ఎల్ ఈ పి బొగ్గు గనిని మైనింగ్ టూరిజం గా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశారన్నారు. దానిని యధావిధిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పారా గ్లైడింగ్, హట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి.

## నగరపాలక కమిషనర్  జె. అరుణశ్రీ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులు చెల్లించాల్సిన రుసుం లో ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం ఎల్ ఆర్ ఎస్ లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరుతో గడువు ముగియనున్నందున ధరఖాస్తుదారులు త్వరపడాలని అన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి నిర్ణీత రుసుం చెల్లించినట్లయితే వె%శీ% టనే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ  అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ప్రసాద్ , పట్టణ ప్రణాళికా విభాగం అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మహిళలు సంఘీభావం తెలిపిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ వద్ద ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు 46వ రోజుకు చేరుకున్నాయి. మండల జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఈ ఉద్యమానికి శనివారం కానుకుంట గ్రామ మహిళ రైతులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొని డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, జేఏసీ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఈ దీక్షకు మద్దతుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ప్రాజెక్టులను, వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా అమలు చేయడం తగదని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. కానీ వారి జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడం అన్యాయమని  పేర్కొన్నారు. తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించాలని స్పందించి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### ఉపాధ్యాయులు సమయపాలన లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...

## అరకు ఎమ్మెల్యే రేగం. మత్స్య లింగం..

## విద్యార్థుల మెనుపై ఎమ్మెల్యే సంతృప్తి...

దుంబ్రిగుడ మార్చి 22(ప్రభ న్యూస్):ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అరకు ఎమ్మెల్యే రేగం. మత్యాలింగం సూచించారు. మండలంలోని కించుమండ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని, పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించి విద్యార్థులకు రోజువారి అందిస్తున్న ఆహార పట్టికను పరిశీలించి మెనూ పక్కగా అమలు పరచడంతో ఆయన సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు, భోజనం, ఇతర వసతులపై అలసత్వంగా ఉంటే సహించేది లేదన్నారు. కించుమండ స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తన దృష్టికి వచ్చిందని అసహనం వ్యక్తపరిచారు. అనంతరం గౌరీ, గౌలి, వసబంధ గ్రామాల నుండి సుమారు 50 మంది విద్యార్థులు ఆశ్రమ పాఠశాల చదువుతున్నారని, ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక పలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి ప్రధానోపాధ్యాయులు తీసుకెళ్లగా అప్పటికప్పుడు ట్రైబల్ వెల్ఫేర్ జేఈఈ ని చరవాణిలో ఆయన సంప్రదింపులు జరిపారు. రోడ్డు మంజూర అయిందని త్వరలోనే రోడ్డు పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మీకోసం..తాసిల్దార్ ముజీబ్..

దుంబ్రిగుడ):అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్, మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం వేదికగా మీకోసం కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని వారు చెప్పారు.

## 25న గుంట గన్నెలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...

## వైద్యాధికారి రాంబాబు, కృష్ణ కుమారి..

దుంబ్రిగుడ )ఈనెల 25న మండలంలోని గుంట గన్నెల పంచాయితీ కేంద్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి రాంబాబు, మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. గుంటగన్నెల పంచాయితీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు కంటిచూపుతో బాధపడేవారు వారి యొక్క ఆధార్ కార్డుతో వైద్య శిబిరానికి హాజరుకావాలని వారు చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అనుమతులు లేకుండా

## భవన నిర్మాణాలు.........   నిద్రమత్తులో అధికారులు.....

(విజయవాడ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 44 డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతేలేకుండా  పోతుంది అక్రమార్కులకు అడ్డుకట్ట అడ్డుకట్ట వేసేవారు లేకుండా పోయారు డివిజన్ పరిధిలో ఏ వీధిలో చూసిన ఏ రోడ్డులో చూసిన రోడ్లను  కబ్జాయి చేస్తూ పార్కింగ్ సెల్లార్లు లేకుండా బాల్కనీలను పెంచి బహుళ అంతస్థులని నిర్మిస్తున్నారు అనుమతులు ఒకదానికి తీసుకొని నిర్మాణాలు మరొక విధంగా నిర్మిస్తున్నారు ఇంత జరుగుతున్నా ఇంత జరుగుతున్నా మునిసిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవస్తున్నారని విమర్శలు వస్తున్నాయి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ ప్రభుత్వ పెద్దలు చెప్పిన స్థానిక ఎమ్మెల్యే చెప్పిన వారిలో కదలిక కనిపించడం లేదు గతంలో వైసిపి కార్పొరేటర్ గా పని చేసినటువంటి ఇప్పుడు కోటంలో జాయిన్ అయినటువంటి కార్పొరేటర్ భర్త వీటన్నిటికీ కారణం అని స్థానికులు చెప్పుకుంటున్నారు స్థానిక అధికారులు సగరు కార్పొరేటర్ భర్త టిడిపి నేత భారీ ఎత్తున వసూలు చేసి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు

## యూనివర్సిటీ టాపర్ గా హేమా విజిత

అమలాపురం.....:.వైద్యశాస్త్రం కు సంబంధించి పీజీ పరీక్షలలో అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన  డాక్టర్ కరాటం హేమ విజిత విశాఖపట్నం గీతం యూనివర్సిటీ  టాపర్ గా నిలిచినట్లు ఆమె తండ్రి. అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్. ఎన్. నరసింహారావు శనివారం తెలిపారు. ఆమెకు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్. ప్రశంస పత్రంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అభినందించారు. ఈ సందర్భంగా హేమ విజిత ను శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కె మనోహర్. సేవ రత్న కరాటం ప్రవీణ్. ఎండి శ్రావణ్ దిలీప్. కే పద్మావతి. వై వరప్రసాద్. సౌందర్య. డాక్టర్ ఎం  శ్రీరామ్. ఎం గోపాలరావు. ఎం విజయలక్ష్మి. అఖిల్ కుమార్. శివప్రసాద్. రామారావు. వెంకటేశ్వరి. కుమారి. సత్తిరాజు తదితరులు అభినందించారు

## ఉల్లాస్ అసెస్మెంట్ పరీక్ష మెటీరియల్ అందజేత..

చీపురుపల్లి :ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చదువు నేర్చుకున్న మహిళలకు 2025 మార్చ్ 23 ఆదివారం ఉదయం 10 గం.లకు యంపీపీ, యంపీయూపీ పాఠశాలలో పరీక్ష నిర్వహించబడుతుందని గరివిడి మండల వెలుగు శాఖ ఏపీయం నారాయణరావు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షకు కావలసిన మెటీరియల్ ను విఓఎ లకు అందించామని తెలిపారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు కుటుంబానికి స్వాగతం పలికిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.

: ప్రతినిధి పాములపాడు:- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు, మరియు ఆయన కుటుంబానికి పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఘన స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మాట్లాడుతూ సింగపూర్ పర్యటనకు వచ్చిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు, ఆయన కుటుంబానికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చం చేతికిచ్చి ఘనంగా స్వాగతం పలకడం జరిగిందన్నారు. మన భారతదేశం నుండి ఎవరు వీఐపీలు సింగపూర్ కు వచ్చినా కూడా రాజకీయాలకతీతంగా, కుల మతాలకతీతంగా మా తెలుగు సమాజం తరుపున ఆహ్వానం పలికి, అతిథులుగా, ఆత్మీయులుగా చూసుకుంటామన్నారు. ఈ విధంగా గత 30 సంవత్సరాలుగా మంచి సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, మన భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్నందుకు గొప్ప గొప్ప జాతీయ,అంతర్జాతీయ అవార్డులు, డాక్టరేట్లు ఇచ్చి నాకు గౌరవించడం చాలా సంతోషించదగిన

## నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో ఢిల్లీ.

### మార్చి 28న జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.

### భవన నిర్మాణ కార్మికులకు జిల్లా అధ్యక్షుడు.వేర్పుల మల్లికార్జున్ పిలుపు...

చర్ల. . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోశనివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో గుంజి మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ. సంక్షేమ బోర్డు పథకాల లబ్ది దారులకు థంబ్ సిస్టమ్ రద్దు చేసి దేశవ్యాప్తంగా ఒకే విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వివాహ కానుక ప్రసూతి సహాయం క్రింద 1లక్ష రూపాయలకు పెంచాలని సహజ మరణానికి ఇన్స్యూరెన్స్ 6లక్ష లకు పెంచాలని ప్రమాద మరణానికి 10 లక్ష లకు పెంచాలని సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే వినియోగించాలని ఆయన కోరారు.కార్మికుల సంక్షేమానికి మరిన్ని పథకాలను అమలు చేయాలని కోరారు.  ఈ సమస్య ల పరిష్కారానికి మార్చి 28 న పార్లమెంటు ముందు జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాలో కర్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ధర్నాని  జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో యూనియన్ నాయకులు. అనిల్. రమణ. మహేష్. రవి. నాగేశ్వరరావు. తిరుపతి. సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్య తో పాటు అన్ని రంగాల్లో ప్రావీణత సంపాదించాలి

గోకవరం, : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ప్రావీణత సంపాదించాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు శనివారం స్థానిక సీతారామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ చింతాడ విజయ రాజు రత్నం ఆధ్వర్యంలో బ్లూ కలర్స్ ఫ్రూట్స్ దే పాఠశాల 34వ వార్షికోత్సవ వేడుకలకు ఈ నా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశ విశ్వ గురువు అని మునీశ్వరులు ఋషులు ప్రాచీన కాలంలోనే ఎంతో పరిజ్ఞానాన్ని పొందుపరిచారని ఆయన వివరించారు ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి కూడా భారతీయ గురించి విశిష్టతకునుండి నేర్పించాలని ప్రతి ఒక్కరూ కూడా మతాలను తో విడిపోకుండా మనమందరము భారతీయులు మని భావనతో అన్నదమ్ములలో కలిసి జీవించాలని ఆయన విద్యార్థులకు తెలిపారు ఎప్పటికప్పుడు కొత్త కొత్త విషయాలు నేర్పిస్తూ విద్యార్థులు సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పుడూ నేను ముందుంటానని శ్రీనివాస్ తెలిపారు స్కూల్ ఆవరణంలో సాంస్కృతి కార్యక్రమాలను ఆయన తిలకించారు ఈ కార్యక్రమంలో గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, నాగరమేష్, శ్రీమతి వీరాంజలి, దేశాల నరేష్, పసల గణేష్, పచ్చారి, నరసింహమూర్తి, పద్దరాజు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోసిగి దొరల నివాసంలో   సినిమా సూటింగ్ సందడి

## జనంతో సందడిగా మారిన దొరల నివాసప్రాంతము

కోసిగి, మండల కేంద్రమైన కోసిగిలోని రైల్వే గేటు సమీపంలో గల దొరల నివాసంలో శనివారం నాడు ఒక రోజు సినిమా సూటింగ్ జరిగింది. దీంతో దొరల నివాసం,మరియు  ఆప్రాంతమంత సందర్శకులతో సందడి,సందడిగా మారింది.కోసిగి దొరలు అంటే ఒక చరిత్ర కలిగిన కుటుంబం.దొరల కుటుంబం నుండి అప్పట్లో స్వర్గీయ సత్య నారాయణ దొర ఏఐసీసీ మెంబర్ గా,పలు పర్యాయాలు ఎమ్మిగనూరు సమితి శాసన సభ్యులుగా ఎన్నికై  పనిచేయడం జరిగింది.కోసిగి దొరలు అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు లేరు.కాలక్రమేనా అందరూ స్వర్గస్తులు కావడంతో,ప్రస్తుతం వారి కుమారులు ఆఇంట్లో వుంటున్నారు.అప్పట్లో అయితే ఆఇంటి వైపు కన్నెత్తి చూడాలంటేనే వనికిపోయేవారు.జిల్లా వాసులు టి.జి విశ్వ ప్రసాద్ నిర్మాతగా, జమ్మూ గౌరీ నాయుడు దర్శకత్వంలో తీస్తున్న"గరివిడి లక్ష్మి" సినిమా సూటింగ్ తో కోసిగి కూడా బుల్లితెరమీద కనిపించినట్లయిందని కోసిగిలో యూత్, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ చర్చించికుంటున్నారు అచ్చం పల్లెటూరి వాతావరణం లో తీస్తున్న ఈ సినిమాలో హీరోగా రాగ మయూరి,హిరోహిన్ గా ఆనంది నటిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు కోసిగిలో సినిమా సూటింగ్ అనేది ఎప్పుడూ జరుగలేదు.పచ్చని పల్లెటూరి వాతావరణంలో సినిమా సూటింగ్ జరుగుతుందన్న విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు,యువకులు తండోపతండాలుగా దొరల నివాసం దగ్గరకు చెరుకున్నారు.అలాగే సినిమా నిర్వాహకులు కొంతమంది కోసిగి యూత్ కూడా సినిమాలో నటించే అవకాశము కల్పించడంతో  వారి ఆనందానికి  అవధులు లేకుండా పోయాయి.సూటింగ్ సందర్భంగాఎటువంటి ఇబ్బందులు తలలెత్తకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

## రక్షిత మంచినీటిపై రచ్చగా మారిన కౌన్సిల్ సమావేశం

రామచంద్రపురం:పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం డాక్టర్ చెలికాని రామారావు మెమోరియల్ కౌన్సిల్ హాల్ నందు శనివారం జరిగింది. చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ వార్డులకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనపై కౌన్సిలర్ల మధ్య చర్చ హోరాహోరీగా కొనసాగింది. ఈనాటి కౌన్సిల్లో 20 అంశాలతో కూడిన అజెండాను  ప్రవేశపెట్టడం జరిగింది. సమావేశంలో మొదటి అంశ మైన వెల్ల వాటర్ ట్యాంకుకు 5 లక్షల అంచనా వ్యయంతో 40 హెచ్ పి, 50 హెచ్ పి కిర్లోస్కర్ మోటార్లను సరఫరా చేసి బిగించే అంశం పై తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దాంతో సభలో తీవ్ర గందరగోళం మొదలైంది. దీనిపై కౌన్సిల్ సభ్యులంతా ఏకకంఠంతో స్పందించారు. కౌన్సిలర్లు పెంటపాటి దేవి, గుబ్బల గణ, వాడ్రేవు సాయి ప్రసాద్, వైస్ చైర్మన్ శివాజీ, కో ఆప్షన్ సభ్యులు ఎల్ఐసి మస్తాన్ తదితరులు వివిధ వార్డుల్లో వైరల్ అవుతున్న రక్షిత మంచినీటి సమస్యపై తీవ్రంగా స్పందించారు. వెల్ల వాటర్ ప్రాజెక్టు నుంచి మున్సిపాలిటీకి సరఫరా అవుతున్న రక్షిత మంచినీటిపై పట్టణ వాసులనుంచి తీవ్ర అభ్యంతరాలు ఎదురవుతున్నాయని కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. వివిధ వార్డుల్లో రంగు మారిన నీళ్లు వస్తున్నాయంటూ పట్టణ ప్రజలు పలువురు ప్రజా ప్రతినిధులమైన తమకు ఫిర్యాదు చేస్తున్నారని, అధికారులు ఏమీ పట్టనట్లు ఉంటున్నారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రక్షిత మంచినీటి పై జరిగిన చర్చ కాస్తా కొద్దిసేపట్లోనే రచ్చగా మారింది. దాంతో అధికారుల్లో వేసవి తాపం మొదలైంది. దానికి డిఇ శ్రీకాంత్ బదులిస్తూ తాను వాటర్ ప్లాంట్ ను ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నానని, ఆ వాటర్ లో ఆక్సిజన్ శాతం తగ్గడం వల్లనే రంగు మారినట్లు కనిపిస్తుందని అన్నారు. డి ఇ సమాధానం తో సంతృప్తి చెందని సభ్యులు దీనిపై తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై మున్సిపల్ అధికారులు ఈ ఈ, ఎస్ఇ ని సంప్రదించి తగు చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. దాంతో వాతావరణం సద్దుమణిగింది. 13వ అంశంగా ప్రవేశపెట్టిన రోడ్లు,డ్రైనేజీలు వంటి వివిధరకాల అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాన్ని సభ్యులు తిరస్కరించారు. దీనిలో చాలానే అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సభ్యులంతా ముక్తకంఠంతో తిరస్కరించారు. ఈ సమావేశంలో మహిళా కౌన్సిలర్లు సైతం మహిమను చాటారు. సమావేశంలో భావాల మంగామణి మాట్లాడుతూ మేము వంటింటికే పరిమితం అనే ఉద్దేశంతో అధికారులు వర్కులు పెట్టినప్పుడు మమ్మల్ని సంప్రదించకుండానే నిర్ణయం తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. 13వ అంశంపై అంతులేని అవినీతి కనిపిస్తోందని, అలాగే అత్యవసర అభివృద్ధి పనులు అన్ని వార్డులకు కేటాయించలేదని, కొన్ని వార్డులకే పరిమితం చేశారని సభ్యులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించారు. పచారి శ్రీనివాసరావు అనే వ్యక్తికే మున్సిపాలిటీ నామినేషన్ టెండర్లన్నీ అప్పగించడంపై సభ్యులు పలు అనుమానాలు లేవనెత్తారు. అధికారులకు, అతనికి ఉన్న అవినాభావ సంబంధం ఏమిటని  నిలదీశారు. దానిపై చైర్ పర్సన్ శ్రీదేవి బదులుస్తూ మున్సిపల్ కాంట్రాక్టుల కోసం పెద్దగా ఎవరూ ముందుకు రాని కారణం చేత ఆయనకు అప్పగించడం జరుగుతుందని, అంతకంటే వేరే కారణం లేదని ఆమె స్పష్టం చేశారు. కొత్తూరు టిడ్కో ఇళ్ల పారిశుధ్యం పై మున్సిపాలిటీ అశ్రద్ధ వహిస్తుందని,అలాగే పాత బస్టాండ్ లో పబ్లిక్ టాయిలెట్ ను పునరుద్ధరించాలని వాడ్రేవు సాయిప్రసాద్ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. దానిపై కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు సానుకూలంగా స్పందించారు. అవసరమైన చర్యలు చేపడతామని ఈ మేరకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపకార్ ట్రస్ట్ ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ కళా ప్రవీణ 2025 పురస్కారాలు...! సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో డా.కంచర్ల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహణ...!

విశాఖపట్నం-ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ సంపూర్ణ సహకరంతో విశాఖపట్నం కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కళా ప్రవీణ 2025 పురస్కారాలు అందజేస్తున్నట్టు సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్ తెలియజేశారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను శనివారం విజెఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు.  ఈ సందర్భంగా నిర్వాహకుడు జనార్ధన్ మాట్లాడుతూ, కళాభోజ, ఏపీ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడర్ రేషన్ అధ్యక్షులు డా.కంచర్ల సహకారంతో పెద్దఎత్తున ఆదివారం సాయంత్రం సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖ జిల్లాలో సినీ, టీవి, కళా రంగంలో ప్రతిభ కనబరిచిన కళాకారులకు “కళా ప్రవీణ 20 25” పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖ జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను ఎంపిక చేసి ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నామన్నారు. విభిన్న కళా రంగాలకు చెందిన కళాకారులు సుమారు 2వేల మంది వరకూ ఉన్న ఈ సంఘంలో సభ్యుల ఐకమత్యాన్ని పెంపొందించేందుకు వనభోజన మహోత్సవాలు, ఉగాది పురస్కారాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. నాటి నుంచి నేటి వరకూ ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్  అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు సహకారంతోనే నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. కాగా ఈ దఫా జబర్దస్త్ సత్తిపండు,ప్రముఖ పౌరాణిక నటులు కే.సత్య నాయుడు, హాస్య కళా రంగంలో అనేక రికార్డులు నెలకొల్పిన ఇమంది ఈశ్వరరావు, పద్మ విభూషణ్ వెంకట చినసత్యం గారి శిష్యుడు డాక్టర్. లలిత కుమార్ గుప్తా ప్రముఖ కొరియోగ్రాఫర్ వాసుదేవరావు, సీనియర్ గిటారిస్ట్ దేనియల్, ఇంద్రజాలికుడు అక్తర్  హుస్సేన్, అంతర్జాతీయ జానపద నృత్య కళాకారిణి  ఎన్.జోషిత,సీనియర్ మిమిక్రీ ఆర్టిస్ట్ మల్లవరపు చిరంజీవి, సీనియర్ సింగర్ అనపర్తి సునీత, యువ శాస్త్రీయ నృత్య శిక్షకురాలు ఆర్. జీవన కిరణ్మయి, మాత కళాపీఠం పల్లి నాగభూషణం, ఆధ్యాత్మిక సేవకుడు కొంద్రు రామారావు, క్రియేటివ్ ఆర్టిస్ట్ డి. శ్రీనివాసరావు, భవదీయం ఆలయ సేవల ట్రస్ట్ కోలాట కళా కారిణి పాకలపాటి ధనలక్ష్మి లు అవార్డులు అందుకోనున్నారని అన్నారు.  ఈ కార్యక్రమాన్ని కళాకారులంతా పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఆయన కోరారు.  ఈ విలేకరుల ఈసమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు గంట్లశ్రీనుబాబు, ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సినీ డైరెక్టర్ యాదకుమార్,

## నెక్స్ట్.. హైదరాబాద్ వేదికగా 'ఢీ'లిమిటేషన్



చెన్నై: జనాభా ప్రతిపాదికన కేంద్రం నియోజక వర్గాల పునర్విభజన జరపబోతోందన్న ప్రచారం దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ క్రమంలోనే ఇవాళ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా ఒక్కటిగా తొలి అడుగు వేశాయి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో శనివారంనాడు దక్షిణాది రాష్ట్రాల పార్టీల సమావేశం జరిగింది. కేంద్రం చేపట్టబోయే డీలిమిటేషన్‌ను తాము వ్యతిరేకించడం లేదని.. అది న్యాయంగా ఉండాలన్నదే తమ అభిమతమని అని అక్కడ హాజరైన ప్రతినిధుల తరఫున స్టాలిన్ ప్రకటించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఏకం అయ్యాయని, ఈ ఘనత స్టాలిన్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ క్రమంలో తెలంగాణలోనూ డీలిమిటేషన్ మీటింగ్ పెట్టాలని ఆయన ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనకు స్టాలిన్ అంగీకారం తెలిపారు. చెన్నై మీటింగ్‌కు కొనసాగింపుగా తదుపరి జేఏసీ సమావేశం హైదరాబాద్ లో ఉండనుందని స్టాలిన్ ప్రకటించారు. సమావేశంతో పాటు బహిరంగ సభ కూడా ఉంటుందని సీఎం రేవంత్ ప్రకటించారు. ఏప్రిల్ 15వ తేదీన ఈ సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇక.. చెన్నైలో జరిగిన జేఏసీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పోసాని కృష్ణమురళి విడుదల





గుంటూరు, ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు జైలు నుంచి విడుదల అయ్యారు. సీఐడీ నమోదు చేసిన కేసులో ఆయనకు బెయిల్ దక్కడంతో.. గుంటూరు జైలు నుంచి బయటకు వచ్చారు. కూటమి నేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని.. సోషల్ మీడియాలో పోస్టులు చేశారని ఆయా పార్టీల నేతలు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఫిబ్రవరి 26వ తేదీన హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి కూటమి ప్రభుత్వ ఆదేశాలతో.. వివిధ పోలీస్ స్టేషన్‌లకు.. కోర్టులకు.. జైళ్లకు.. తిప్పుతూ ఇబ్బంది పెట్టారు. వివిధ జిల్లాల్లో కేసుల నుంచి ఊరట లభించిందని అనుకునేలోపు.. అనూహ్యంగా సీఐడీ కేసు తెర మీదకు వచ్చింది. అయితే ఈ కేసులోనూ ఆయన నిన్న(శుక్రవారం మార్చి 21) ఊరట దక్కింది. సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే.. జిల్లా జైలుకు చేరిన రిలీజింగ్ ఆర్డర్స్ చేరడం ఆలస్యమైంది. ష్యూరిటీ సమర్పణకు నిన్న సమయం లేకపోవడం.. ప్రక్రియలన్నీ ఈ ఉదయాన్నే పూర్తవటంతో.. రిలీజ్ ఆర్డర్స్ ఆలస్యమైంది. మరోవైపు కోర్టుకు చేరుకున్న పోసాని న్యాయవాదులు మీడియాతో మాట్లాడే అవకాశం కనిపిస్తోంది. పోసాని కృష్ణమురళి పై మొత్తం ఏపీ వ్యాప్తంగా 30 ఫిర్యాదులకుగానూ 17 కేసులు నమోదు అయ్యాయి. ఫిబ్రవరి 26వ తేదీన అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో నమోదైన కేసుకు గానూ ఆయన అరెస్ట్ అయ్యారు. అయితే న్యాయస్థానాల్లో ఊరట దక్కవచ్చనే ఉద్దేశంతోనే.. వరుసగా ఒక్కో పీఎస్‌లో నమోదైన కేసుకుగానూనా ఆయన్ని తరలిస్తూ వచ్చారు. అలా 2 వేల కిలోమీటర్లకుపైగా తిప్పి పోసానిని హింసించారు. అయితే చివరకు.. న్యాయమే గెలిచింది. బీఎన్ఎస్ సెక్షన్ 111 ప్రకారం వ్యవస్థీకృత నేరాల కింద కేసుల నమోదుకు న్యాయస్థానాలు సమ్మతించలేదు. పోసానిపై నమోదు చేసిన కేసులకు ఆ సెక్షన్ వర్తించదని స్పష్టం చేశాయి. పోసాని కృష్ణ మురళిపై నమోదు చేసిన అన్ని కేసుల్లోనూ న్యాయస్థానాలు బెయిళ్లు మంజూరు చేశాయి.

## డీలిమిటేషన్‌పై ప్రధానికి వైఎస్ జగన్ లేఖ



అమరావతి, : నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఓ లేఖ రాశారు. వచ్చే ఏడాది(2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలని ప్రధానిని వైఎస్ జగన్ కోరారు. "గత 15 ఏళ్లలో దక్షిణ రాష్ట్రాల్లో జనాభా బాగా తగ్గింది. కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపే అందుకు కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ దశలో జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ గనుక చేపడితే.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ దక్షిణాది రాష్ట్రాల్లో నడుస్తోంది. ఇప్పుడున్న జనాభా లెక్కల ప్రకారం డీలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుంది. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడండి.. పార్లమెంటులో తీసుకునే విధాన నిర్ణయాలలో రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి. అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుంది. అందుకే దక్షిణాన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలి. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటున్నా. అటు లోక్‌సభ ఇటు రాజ్యసభలో.. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండే విధంగా రాబోయే నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు నిర్వహించాలని కేంద్రాన్ని కోరుకుంటున్నా" అని ప్రధాని మోదీని వైఎస్ జగన్ లేఖలో కోరారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియపై కేంద్రంలోని బీజేపీకి తమిళనాడు అధికార పక్షం డీఎంకేకు మధ్య రాజకీయ సమరం జరుగుతోంది. ఈ క్రమంలో శనివారం(మార్చి 22న) తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత వైవీ సుబ్బారెడ్డి ఈ లేఖ సారాంశాన్ని డీంఎకేకు కూడా పంపించారు.

## సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం: కేసీఆర్

హైదరాబాద్,: తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం తథ్యమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. శనివారం ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో జరిగిన రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన కీలక కామెంట్లు చేశారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయి. అలాగే సిరిసంపదలు ఉన్న తెలంగాణకు దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అంటూ కామెంట్ చేశారు. ఆనాడు బలవంతంగా ఆంధ్రాలో కలిపారు. తెలంగాణను ఇందిరాగాంధీ మోసం చేశారు. మోదీ నా మెడపై కత్తి పెట్టినా.. నేను వెనకడుగు వేయలేదు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదు. అందరూ ఒక్కో కేసీఆర్ లా తయారు కావాలి. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవారు కాదు. కానీ, బీఆర్ఎస్ మాత్రం సింగిల్‌గానే అధికారంలోకి వస్తుంది.. ఇది ఖాయం అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టని హామీలు కూడా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అని కేసీఆర్ అన్నారు.



# పెద్దపులికి పెనుముప్పు

**దేశంలో పెరిగిన పెద్దపులుల వేట**
**ఐదేళ్లలో వేటకు బలైన 100 పులులు**
**ఏపీలోనూ మూడు పులుల హతం**
**పులి ఎముకలకు చైనా, తైవాన్, జపాన్ దేశాల్లో భారీ డిమాండ్**
**మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ కేంద్రంగా పులులను వేటాడే ముఠాలు**
**వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో నివేదిక వెల్లడి**



నడకలో రాజసం.. ఒళ్లంతా పౌరుషం.. పరుగులో మెరుపు వేగం.. పెద్దపులికే సొంతం. అది ఒక్కసారి గాండ్రిస్తే అడవి అంతా దద్దరిల్లిపోవాల్సిందే. ఏ జంతువైనా తోక ముడుచుకోవాల్సిందే. టన్నుల కొద్దీ ఠీవిని తనలో ఇముడ్చుకున్న పెద్దపులి మనుగడ ప్రమాదపు అంచులకు చేరడం జంతు, పర్యావరణ ప్రేమికులతో పాటు ప్రభుత్వ యంత్రాంగాలనూ ఆందోళనకు గురిచేస్తోంది. పులి గాండ్రింపు సురక్షితం కావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తోంది.

అమరావతి: దేశంలో పెద్దపులికి పెనుముప్పు వచ్చి పడింది. ఐదేళ్లలో పులుల వేట అమాంతం పెరిగింది. పులులను వేటాడి వాటి ఎముకలు, చర్మాలను విదేశాలకు భారీగా అక్రమ రవాణా చేస్తున్నారు. అందుకోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో ప్రత్యేకంగా కొన్ని ముఠాలు వ్యవస్థీకృతమై మరీ స్మగ్లింగ్ దందాను సాగిస్తున్నాయి. పులి




ఎముకలకు చైనా, తైవాన్, జపాన్‌లలో పెద్దఎత్తున డిమాండ్ ఉండటంతో ఈ ముఠాలు చెలరేగిపోతున్నాయి. ప్రధానంగా 2024లో దేశంలో పులుల వేట, స్మగ్లింగ్ జోరందుకోవడం ఆందోళన కలిగిస్తోందని కేంద్ర ప్రభుత్వ విభాగం 'వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో (డబ్ల్యూసీసీబీ) తాజా నివేదిక వెల్లడించింది.

### ఐదేళ్లలో బలైన 100 పులులు

కొన్నేళ్లుగా చేపడుతున్న చర్యలతో దేశంలో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని సంతోషించేలోగానే.. పులుల వేట కూడా అమాంతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచంలో ఉన్న పెద్ద పులుల సంఖ్యలో 70 శాతం భారత్‌లోనే ఉన్నాయి. దేశంలో 58 టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లలో 2022 నాటికి 3,682 పెద్ద పులులు ఉన్నాయి. 2006లో కేవలం 1,411 పెద్ద పులులు మాత్రమే ఉండగా.. 2023 నాటికి వాటి సంఖ్య 3,682కు పెరగడం విశేషం. కాగా 17 ఏళ్లలో క్రమంగా దేశంలో పులుల సంఖ్య పెరగ్గా.. గత ఐదేళ్లలో పులుల వేట కూడా పెరగడం ప్రతికూలంగా పరిణమిస్తోంది. గత ఐదేళ్లలో స్మగ్లింగ్ ముఠాలు దేశంలో 100 పులులను వేటాడాయి. వాటి ఎముకలు, చర్మం, ఇతర భాగాలను అక్రమంగా రవాణా చేశాయి. 2021%-%23లోనే 33 పులులను హతమార్చగా... 2024లోనే 42 పులులను వేటాడారు. ఐదేళ్లలో అత్యధికంగా మహారాష్ట్రలో 41 పులులను హతమార్చారు. ఆ రాష్ట్రంలో 2024 డిసెంబర్ 30 నుంచి 2025 జనవరి 22 నాటికి.. అంటే కేవలం 24 రోజుల్లోనే 12 పులులను వేటాడటం దేశంలో స్మగ్లింగ్ ముఠాల బరితెగింపునకు నిదర్శనంగా నిలుస్తోంది. స్మగ్లింగ్‌లో రెండో స్థానంలో ఉన్న మధ్యప్రదేశ్‌లో ఐదేళ్లలో 10 పులులు వేటగాళ్ల దెబ్బకు బలయ్యాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో మూడేసి, తమిళనాడులో రెండు పులులు హతమవగా... కేరళ, ఉత్తరాఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్లో మిగిలిన పులులను వేటాడారు.

### మందుల తయారీ ముడిసరుకుగా పులి ఎముకలు

చైనా, తైవాన్, జపాన్ తదితర దేశాల్లో పులుల ఎముకలకు భారీ డిమాండ్ ఉండటంతో వాటి వేట పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో పులి శరీర భాగాలను వాణిజ్యపరమైన డిమాండ్ ఏమీ లేదు. పులి చర్మాలను స్టేటస్ సింబల్‌గా కొందరు బడా బాబులు తమ బంగ్లాలలో ప్రదర్శిస్తుంటారు. కానీ.. చైనా, తైవాన్, జపాన్ దేశాల్లో పులి శరీర భాగాలకు వాణిజ్యపరమైన డిమాండ్ భారీగా ఉంది. ప్రధానంగా పులి ఎముకలకు ఆ దేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. చైనా, తైవాన్‌లలో ఔషధాల తయారీకి పులి ఎముకలను వినియోగిస్తున్నారు. పులి ఎముకలను పొడి చేసి వాటిని ప్రత్యేకమైన కొన్ని ఔషధాల తయారీకి వాడుతున్నారు. ఇక జపాన్‌లో పులి ఎముకలను బాగా ఉడికించి ఆ రసాన్ని ఖరీదైన మద్యం తయారీకి వాడుతున్నారు. ఆ దేశాల్లో పులులు లేవు. దాంతో ఆ దేశాల్లోని ఔషధ కంపెనీలు భారత్ నుంచి అక్రమంగా పులి ఎముకలను కొనుగోలు చేస్తున్నాయి. అందుకోసం ఈశాన్య రాష్ట్రాల్లో ప్రత్యేకంగా ఏజెయిట్లను నియమించుకున్నాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కొన్ని ముఠాలు పులులను వేటాడి వాటి శరీర భాగాలను ఆ ఏజెంట్లకు విక్రయిస్తున్నాయి. ఏజెంట్లు ఈశాన్య రాష్ట్రాల్లోని షిల్లాంగ్- సిల్చర్-ఐజ్వాల్-చంఫాయి గుండా దేశ సరిహద్దులు దాటించి మయన్మార్ మీదుగా చైనా, తైవాన్, జపాన్ తదితర దేశాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు.

### స్మగ్లింగ్ అడ్డుకట్టకు సిట్ ఏర్పాటు

దేశంలో పులుల వేట, స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసింది. ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే కొందర్ని అరెస్ట్ చేసింది. పులులను వేటాడే ముఠాల భరతం పట్టేందుకు కార్యాచరణను వేగవంతం చేసింది.

# పోషకాల పండు..లాభాలు మెండు 'అవకాడో'



చింతపల్లి: గిరిజన ప్రాంతానికి మేలైన, అనువైన రకాలను గుర్తించడానికి అల్లూరి జిల్లా చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు నిరంతరం ప్రయోగాలు చేస్తుంటారు. ఏజెన్సీలో లాభదాయకమైన పంటలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గతంలో యాపిల్, డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెర్రీ, లిచీ వంటి మొక్కలను ప్రభుత్వం సరాఫరా చేసింది. చింతపల్లి మండలంలో గిరిజన రైతులు వాటిని పండించి మంచి ఫలితాలను పొందుతున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి అవకాడో వచ్చి చేరింది. నిజానికి రెండు దశాబ్దాల క్రితమే కేంద్ర కాఫీ బోర్డు అధికారులు కాఫీ మొక్కలకు నీడ కోసమని అవకాడో మొక్కలను మండలంలో గొందిపాకలు పంచాయతీలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ మొక్కలపై రైతులకు అవగాహన లేకపోయినా కాఫీ చెట్లకు నీడనిస్తాయనే ఉద్దేశంతో పెంపకం సాగించారు. ఈ మొక్కలు పెరిగి క్రమేపీ పండ్ల దశకు చేరుకున్నాయి. అయితే ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో విలువ తెలియక వాటిని రైతులు వృథాగా వదిలేశారు. కొన్నేళ్ల క్రితం ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గ్రామానికి వచ్చి ఈ అవకాడో పండ్లను చూసి దాని విశిష్టత, ఆ పండ్లకు మార్కెట్‌లో ఉన్న విలువను రైతులకు వివరించారు. దాంతో రైతులు నాటి నుంచి మార్కెట్‌లో ఈ అవకాడో పండ్ల అమ్మకాన్ని ప్రారంభించారు. దాంతో వ్యాపారస్తులు సైతం గ్రామాలకు వచ్చి రైతుల నుంచి ఈ పండ్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో ఆరు దేశ, విదేశీ రకాలను దిగు మతి చేసుకొని ఎకరం విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా సాగు చేపట్టారు.

### ప్రత్యేక శ్రద్ధతో గిరి రైతుల సాగు

చింతపల్లి మండలంలో గొందిపాకలు, చిక్కుడుబట్టి, చినబరడల, పెదబరడ మొదలైన గ్రామాల్లో రైతులకు ఐటీడీఏ గతంలో వివిధ రకాల పండ్ల మొక్కలతోపాటు అవకాడో మొక్కలను పంపిణీ చేసింది. రైతులు ఈ మొక్కలను తమ పొలాల్లో వేసి పెంచుతున్నారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దవై దిగుబడులను ఇస్తున్నాయి. ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది.

### ఔషధ గుణాలు, పోషకాలు అధికం

అవకాడో పండు ఇతర పండ్ల మాదిరిగా కాకుండా అత్యధిక పోషకాలు, ఔషధ గుణాలు కలిగి ఉన్నట్లు శాస్త్రవేత్తలు, పోషకాల నిపుణులు గుర్తించారు. ప్రధానంగా ఈ పండు క్యాన్సర్ కారకాలను నిరోధించడంతోపాటు కంటి చూపు, మధుమేహం, స్థూలకాయం తగ్గుదలకు, సంతానోత్పత్తికి, జీవక్రియ మెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు.

**' కాఫీ చెట్లకు నీడనిచ్చేందుకు తీసుకొచ్చిన విదేశీ మొక్క**
**' పోషకవిలువలున్నఫలాలనూఇస్తోంది..**
**' చింతపల్లిఉద్యాన పరిశోధన స్థానంలో 6 దేశీ, విదేశీ రకాలపై పరిశోధనలు**

### చింతపల్లిలో కొత్త రకాలపై పరిశోధనలు

అవకాడో పండ్లకు దేశీయంగానే కాకుండా విదేశాల్లోను మంచి గిరాకీ ఉంది. దీనిని గుర్తించి చింతపల్లి ఉద్యానవన పరిశోధన స్థానంలో గత ఏడాది టకేడి-1, హెూస్ మొక్కల సాగు చేపట్టగా ఈ ఏడాది కొత్తగా పింకిర్టన్, ఫ్యూర్ట్, రీడ్ వంటి కొత్త రకాలను ఇక్కడికి తీసుకువచ్చి పరిశోధనలు జరుపుతున్నాం. గిరిజన రైతాంగం పండించి ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముతున్న అవకాడోకు శాస్త్రీయ నామం లేదు. దాంతో పంటకు మంచి గిట్టుబాటు ధర లభించడంలేదు. ప్రస్తుతం మా క్షేత్రంలో గత ఏడాది మూడు వెరైటీలు, ఈ ఏడాది 3 రకాలపై పరిశోధనలు జరుపుతున్నాం. ఈ కొత్త రకాలను శాస్త్రీయ నామంతో మార్కెట్‌లో ప్రవేశపెట్టవచ్చు. దీంతో మంచి ధర వస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ, మిరియాలు పంటల వలే ఈ అవకాడో పంటను విస్తరించడానికి మేలైన రకాల కోసం ప్రయోగాలు చేపడుతున్నాం. విదేశీ పంటలకు అల్లూరి జిల్లా ఆలవాలంగా మారింది. ఇప్పటికే ఏజెన్సీ పాంతంలో స్ట్రాబెర్రీ, లిచీ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు మంచి ఫలితాలను ఇస్తుండగా తాజాగా ఈ కోవలోకి అవకాడో వచ్చి చేరింది. కాఫీ చెట్లకు నీడ కోసం పెంచుతున్న ఈ చెట్లు పోషక విలువలతో ఉన్న పళ్లను కూడాఇస్తున్నాయి.

# బంగ్లాలో మళ్లీ అల్లర్లు సైనికుల పహారాకు ఆదేశాలు



బంగ్లాదేశ్ లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయినప్పటి నుంచి ఆ దేశంలో అశాంతి, హింసాయుత ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. సాధారణ పరిస్థితులు ఇప్పట్లో నెలకొనేలా కనిపించడం లేదు. తాజాగా బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ రాజధాని ఢాకాలో సైనికులను మోహరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. గత కొన్ని వారాలుగా దేశంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఆర్మీ ఇటువంటి ఆదేశాలు జారీ చేసి ఉండవచ్చని విశ్లేషకులు అంటున్నారు. అలాగే తిరిగి అల్లర్లు జరిగే అవకాశం ఉందనే అనుమానంతోనే ఇటువంటి ఆదేశాలు జారీ అయ్యాయని కూడా చెబుతున్నారు. నార్త్-ఈస్ట్ న్యూస్ నివేదిక ప్రకారం బంగ్లాదేశ్ సైన్యం ఇప్పటికే ఢాకా చేరుకుంది. భారీ సంఖ్యలో సాయుధ వాహనాలు, 100 మంది సైనికులను తొలుత ఢాకాలో మోహరించినట్లు సమాచారం. 9వ డివిజన్ సైనికులు కూడా ఢాకాకు చేరుకుంటున్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన రెండు ఘటనలను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఇటువంటి చర్యలు చేపట్టిందని భావిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం గ్రామీణాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ సలహాదారు ఆసిఫ్ మహమూద్ షాజిబ్ భూయాన్‌కు చెందిన పాత వీడియో ఒకటి బయటపడింది. అందులో అతను ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ సమక్షంలో బంగ్లాదేశ్ పగ్గాలను ముహమ్మద్ యూనస్ కు అప్పగించడానికి అయిష్టంగానే అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదేవిధంగా విద్యార్థి నేత హస్నత్ అబ్దుల్లా మార్చి 11న జనరల్ జమాన్‌తో రహస్య భేటీ తర్వాత సైన్యానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ బంగ్లాదేశ్ రాజకీయాల్లోకి తిరిగి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆర్మీ చీఫ్ అనడం హస్నత్ అబ్దుల్లాకు నచ్చలేదని అంటున్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న నేతలకు, ఆర్మీ చీఫ్‌కు మధ్య సయోధ్య లేనట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నియంత్రించాలని ఆర్మీ చీఫ్ యూనస్ నిరంతరం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారని సమాచారం. ఇలాంటి పరిస్థితిలో ఆర్మీ చీఫ్ మరోసారి షేక్ హసీనా అవామీ లీగ్‌కు మార్గం సుగమం చేస్తున్నారని విద్యార్థి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో రాబోయే ఉద్యమాన్ని ఎదుర్కొనేందుకు ఆర్మీ చీఫ్ సన్నాహాలను ప్రారంభించారని సమాచారం.

